# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 14, జనవరి 2026


## పశువుల అక్రమ రవాణా..

- ముగ్గురిపై కేసు నమోదు

- చింతలమానేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త



2లో..

## పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలి

✦ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

✦ సీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**నిర్మల్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన (శుక్రవారం) మామడ మండలం పొన్కల్ గ్రామంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నందున, ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. సదర్మాట్ బ్యారేజి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజి ప్రాంగణం పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. హెలిప్యాడ్‌ను పరిశీలించారు. హెలిప్యాడ్ నుండి బ్యారేజి వరకు సరైన రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. అధికారులు, విఐపి లకు అనువైన పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, టెంట్, షామియానా, సరిపడినన్ని కుర్చీలు, తదితర వసతులు కల్పించాలని సూచించారు. అత్యవసర వైద్య బృందం సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సదర్మాట్ బ్యారేజి పరిసర ప్రాంతాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందికి, భద్రత ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారి అనిల్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ రజాక్, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, పోలీసు శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### ఉపరితల గని ప్రభావిత ప్రాంతంగా గుర్తించి, చర్యలు తీసుకునేలా

## కృషి చేస్తా

★ మంత్రి వివేక్

**రామకృష్ణాపూర్, జనవరి13, ప్రభాతవార్త**

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోని ఆర్.కె 4 గడ్డ ప్రాంతాన్ని ఉపరి తల గని ప్రభావిత ప్రాంతంగా గుర్తించి చర్యలు తీసుకొనేలా కృషి చేస్తానని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 3,4,19,17 వార్డులలో మంత్రి మార్నింగ్ వాక్‌లో భాగంగా పర్యటించి మున్సిపాలిటీ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆర్కే ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్‌తో ఇండ్లు దెబ్బతింటున్నయాని, దుమ్ము ధూళితో అనారోగ్యం పాలవుతున్నామని, ఓపెన్‌కాస్ట్ ప్రభావిత ప్రాంతంగా గుర్తించి పునరావాసం, సౌకర్యాలు కల్పించాలని 4 వార్డు ప్రజలు కోరగా సానుకులాంగా స్పందించి ఓసీ ప్రభావిత ప్రాంతంగా గుర్తించి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని 4 వార్డు ప్రజలకు హామీతో కూడిన భరోసా ఇచ్చారు. నిలిపివేసిన 76 జీవో అమలు చేసి ఇండ్ల క్రమబద్ధీకరణ చేయాలని ప్రజలు కోరగా రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి సింగరేణి భూముల్లో ఉన్న ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కాలనీల్లో బెల్ట్ షాపులతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపిన మహిళలు కోరగా, వెంటనే బెల్టు షాపులను అరికట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఆసిఫాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం



జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ లతో కలిసి జిల్లా సాయి దివ్యంగుల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల నియమాలు 2018 ప్రకారం జిల్లాలో అమలు అవుతున్న పథకాలు, దివ్యాంగులకు సంబంధించిన విద్య, ఉపాధి, వైద్య సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలుపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల చిత్రాలపై నిపుణులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం మిగతా 2లో..

## పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు మిగతా 2లో..



అక్రమ పశు రవాణాను అడ్డుకున్న అటవీ సిబ్బంది

# పశువుల అక్రమ రవాణా..

**చింతలమానేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని కొర్సిని అటవీ ప్రాంతం గుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మంగళవారం తెల్లవారు జామున అటవీ అధికారులు పట్టుకున్నారు. ఎఫ్ ఆర్ వో సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం. కోర్షిని బీట్ కాంప్లెక్ట్ నంబర్ 174 వద్ద డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ హైమావతి, బీట్ ఆఫీసర్ ప్రభాకర్ బృందం రాత్రి గస్తీ నిర్వహిస్తుండగా వాహనంలో 18 పశువులను తరలిస్తూ ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. నిందితులు గంగాపూర్‌కు చెందిన జెల్లంపల్లి నారాయణ, బైంసాకు చెందిన మహ్మద్ మోయిన్ ఉల్లాఖాన్, మహ్మద్ మోబిన్ ఖురేషిగా గుర్తించారు. వారిపై అటవీ చట్టం కింద కేసు నమోదు చేసి, పశువులను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ ఆర్ వో తెలిపారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి లక్ష్మీ ్మనారాయణ, డి పి ఎం లు రామకృష్ణ, యాదగిరి, కాగజ్ నగర్ డి.ఎస్.పి. వహిదుద్దీన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్

## నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుదాం

**- రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారులదే కీలక పాత్ర: జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్**

**నస్పూర్, జనవరి 13, ప్రభాతవార్త**

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని జైపూర్ ఏసీపీ ఏ. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని కొత్త రోడ్ పోచమ్మ గుడి వద్ద నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెను సమస్యగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. హత్యల కంటే రోడ్డు ప్రమాదాల కారణంగా మరణిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉండటం విచారకరమన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించకపోవడమే ఈ అనర్థాలకు ప్రధాన కారణమని విశ్లేషించారు. పోలీసులు, ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాహనదారులు వ్యక్తిగత బాధ్యతగా భావించి సహకరించినప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలమని స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్లతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని ఏసీపీ హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే సమయంలో సీటు బెల్టు వాడాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ప్రమాదకరమని, తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే పోలీసు శాఖ ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్సైలు సంతోష్, లక్ష్మీ ప్రసన్న, పోలీస్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేసేందుకు పంట సాగుకు అవసరమైన వ్యవసాయ అధునాతన పరికరాలను అర్హులైన రైతులకు అందించి పంట దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం ఎస్.ఎం.ఎ.ఎం. 2025-26లో భాగంగా అర్హులైన రైతులకు యాంత్రికరణ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. తదుపరి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతులు అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లబ్ధి పొందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**బెల్లంపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి మండలం లోని బుదా కలాన్ గ్రామంలో సోమవారం రోజున సాయంత్రం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 60 మంది నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు మరియు స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకి స్ఫూర్తి ప్రదాత అని ఈ రోజు స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా దాతల సహకారంతో బుదా కలాన్ గ్రామంలోని ముప్పై మంది నిరుపేద కుటుంబాలకు చలి నుండి ఉపశమనం కొరకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం కొరకు సహాయం అందించిన ధాతలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, సహాయ కార్యదర్శి ఆడే సురేందర్, కార్యవర్గ సభ్యులు గోపే స్వామి, భీమిని కనకయ్య, డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను రక్షించడమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**తాండూర్, జనవరి 13, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను రక్షించడమే ప్రధాన ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపడుతున్నదని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ హాజరైనారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వినోద్ వెంకట్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారణకు కృషి చేయాలన్నారు. కుటుంబ సభ్యుల ను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడుపాలని సూచించారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మితిమీరిన వేగం, డ్రైవింగ్ నిరక్ష ్యమ్లే ప్రమాదాలకు కారణమన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మంచిర్యాల డిసిపి భాస్కర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదన్నారు. రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని సూచించారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలో పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ వరకు రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి ఎమ్మెల్యే వినోద్ రూ.10 వేలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తాండూర్, బెల్లంపల్లి, తాళ్ల గురిజాల సీఐలు దేవయ్య, శ్రీనివాస్ రావు, హనుక్, మాదారం, కన్నెపల్లి, భీమిని ఎస్సైలు సౌజన్య, భాస్కర్, విజయ్, తహసిల్దార్ జోత్స్న, ఇన్చార్జి ఎంపీడీవో వేణుగోపాలరావు, కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేష్, నాయకులు సల్వాజి మహేందర్ రావు, సూరం రవీందర్ రెడ్డి, ఎండి ఈసా, గట్టు మురళీధర్ రావు, సిరంగి శంకర్, తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## - పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించకూడదు - ఎంవిఐ అల్లే శ్రీనివాస్

**బజార్‌హత్నూర్, జనవరి 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్ సోదరులకు, వాహనదారులకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అల్లె శ్రీనివాస్ రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. అతి వేగంగా వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ కు వాహనంపై నియంత్రణ కోల్పోతారని తెలియజేశారు. ఆటోలో నిబంధనల ప్రకారం డ్రైవర్ తో పాటు ముగ్గురు మాత్రమే ప్రయాణించాలని, కానీ పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. ఆటోలో నిర్ణయించిన పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించకూడదని, ఇలా ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకెళ్లడం వల్ల వాహనం సమతుల్యత కోల్పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. బ్రేకులు సరిగ్గా పనిచేయకపోవచ్చు, మూల మలుపుల వద్ద వాహనం నియంత్రణ తప్పి ప్రమాదం సంభవించవచ్చు, అలాగే డ్రైవర్‌కు సరైన దృష్టి, నియంత్రణ ఉండదు అని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్ల ప్రయాణికుల భద్రత ప్రమాదంలో పడుతుందని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు గాయ పడే అవకాశం ఎక్కువ, ఇది ట్రాఫిక్ నిబంధనలకు కూడా విరుద్ధం, అందుకే ప్రతి డ్రైవర్ బాధ్యతగా ఆటోలో నిర్ణయించిన పరిమితి లోనే



మాట్లాడుతున్న మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అల్లె శ్రీనివాస్

ప్రయాణికులను తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఆటోలో డ్రైవర్ కు ఇరుప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టకూడదని, ఇలా కూర్చోబెట్టడం వల్ల వాహనం సమతుల్యత కోల్పోయి మలుపుల్లో లేదా ఆకస్మిక బ్రేక్ వేయాల్సిన పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, కేవలం నిర్ణయించిన సీట్లలోనే ప్రయాణికులను అనుమతించి అందరి భద్రతను కాపాడాలన్నారు. ఆటో రిక్షాకు ప్రభుత్వం అనుమతించని అదనపు ఎల్ఈడి లైట్లను బిగించకూడదని, ఇటువంటి అదనపు లైట్లు ఎదురుగా వచ్చే వాహనాల డ్రైవర్లకు కంటి చూపు మసకబారేలా చేసి ప్రమాదాలకు కారణమవుతాయని, అలాగే రాత్రి సమయంలో రోడ్డు మీద గందరగోళం ఏర్పడి ఇతర వాహనదారులు దారి తప్పే అవకాశం ఉంటుందన్నారు. ఇది ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధం కావడంతో పాటు జరిమానాలకు కూడా కారణమవుతారు. అందువల్ల ప్రతి ఆటో డ్రైవర్ వాహన భద్రతను దృష్టిలో ఉంచుకొని, అనుమతించిన లైటింగ్ వ్యవస్థను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు డ్రైవర్ వద్ద వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బీమా సర్టిఫికేట్, కాలుష్య తనిఖీ సర్టిఫికేట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్ కచ్చితంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం రహదారి భద్రత ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ లు అల్లె శ్రీనివాస్, జి ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ ఎంవిఐ శ్వేత, స్థానిక ఎస్సై సంజయ్ కుమార్, సర్పంచ్ పరచ సాయన్న, ఇన్సూరెన్స్ అడ్వైజర్ భీమ్ రావ్, గ్రామస్తులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ సంధ్యారాణి

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠినచర్యలు: తహసీల్దార్

**సారంగాపూర్, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని తాండ్ర గ్రామంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటే స్థానిక ఎమ్మార్వో సంధ్యారాణి, సర్పంచ్ వెన్నెల నరసయ్య, గ్రామ సభ్యులు కలిసి గత వారం కిందట ప్రభుత్వ భూమిని కాపాడుమని వినతి పత్రం ఇచ్చినారు. వారు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మార్వో పరిశీలించి మంగళవారం రోజు దానికి హద్దులు నిర్ణయించి, బోర్డు ఏర్పాటు చేసినారు. ఎమ్మార్వో మాట్లాడుతూ సర్వే నంబర్ 355లో గల భూమి ప్రభుత్వ భూమి. ఇది ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాలి, ఆక్రమించుకున్నచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెల నరసయ్య, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ మధు, గ్రామ పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపనికి గురై యువకుడు ఆత్మహత్య

**వాంకిడి, జనవరి 13, ప్రభాతవార్త :**

వాంకిడి మండలం కేంద్రంలోని గణేష్ బ్రిక్స్ ఇండస్ట్రి లో కూలీగా పనిచేస్తున్న సంతోష్ గిరి గోస్వామి (29) దేవర్సుర్ గ్రామము, మోహాల్లా తాలూకా, జిల్లా మనపూర్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మనీషా యాదవ్ (24) అను ఆమేతో సహజీవనం చేస్తూ, తేదీ 12.01.2026 రోజున రాత్రి మద్యం తాగి వచ్చి మనీషాతో గోడవపడి, మనీషా అతనిని మద్యం తాగడం మానేయమని చెప్పడంతో మనస్తాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ మహేందర్ తెలిపారు. ఇట్టి విషయం పై మృతుని చిన్నమ్మ భువనేశ్వరి పాండే యొక్క ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు

## వాహనదారులు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి

**ఆసిఫాబాద్, జనవరి 13, ప్రభాతవార్త**

వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని కాగజ్నగర్ డిఎస్పీ వహిదుద్దీన్ సూచించారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడలో రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఖఅరైవ్ అలైవ్ĥ అనే కార్యక్రమం ద్వారా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్, ఎస్ఐలు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కాగజ్నగర్ డిఎస్పీ వహిదుద్దీన్



పొట్టపెల్లిలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రావణి

## రోడ్డు భద్రత పాటించాలి: ఎస్సై

**లక్ష్మణ చాంద, జనవరి 13 ప్రభాతవార్త**

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై శ్రావణి పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని పొట్ట పెల్లి కే గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణించే క్రమంలో అజాగ్రత్తగా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాతదం ఉందని ఆమె పేర్కొన్నారు. సురక్షితంగా ఇంటికి చేరాలనే మోటో టి పోలీస్ శాఖ ఈ కార్యక్రమం ఈ సారి ముందుకు వెళుతుందన్నారు. ఇందులో సర్పంచ్ ముఖేష్, ఉప సర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఏ ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓమోజయ ఊర్జిషా నిలయం భూమి పూజ మహోత్సవానికి ఆహ్వానం

**దిలావర్‌పూర్, జనవరి 13, ప్రభాతవార్త**



దిలావర్పూర్ మండల కేంద్రంలో 15వ తేదీన చేయనున్న పరమ పవిత్రమైన ఓమోజయ ఊర్జిషా నిలయం భూమి పూజ మహోత్స వానికి రావాలని పలు సర్పంచులకు దిలావర్పూర్ సేవా సమితి ఆహ్వానం పలికారు. మండలంలోని గుండంపల్లి, సమందర్ పల్లి, టింబరేనీ, రాంపూర్, నర్సాపూర్ జి తదితర గ్రామాల సర్పంచులకు ముఖ్య నేతలకు శంకుస్థాపనకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తక్కల రమణారెడ్డి, నిమ్మల లలిత శ్రీధర్ రెడ్డి, విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, రాధిక మధుకర్, సాగర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, చిన్న రెడ్డి తదితరులు ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**సారంగాపూర్, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామ లకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు నరేష్, మండల సర్పంచుల అధ్యక్షుడు గంగారెడ్డి, కరుణాసాగర్ రెడ్డి, మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ గ్రామంగా మారబోతుంది

### - పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా

**నేరడిగొండ, జనవరి 13, ప్రభాతవార్త :**

గ్రామ అభివృద్ధికి సహకరించాలని గడపగడపకి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేరడిగొండ మండలంలోని తన సొంత గ్రామం రాజురా గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి గ్రామ అభివృద్ధి కొరకు వాంకిడి నుండి రాజురా వరకు డబుల్ రోడ్డు, గ్రామంలో అండర్ డ్రైనేజి, సిసి రోడ్లు, రింగ్ రోడ్డు నిర్మించి గ్రామాన్ని మోడల్ రాజురా గా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు అవసరమయ్యే స్థలాలను కేటాయించాలని గడపగడపకు వెళ్లి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభ్యర్థించారు.



రాజురా గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



క్రీడాకారులను పరిచయం చేసుకున్న నాయకులు

## యువతకు క్రీడలతో మానసికోల్లాసం

### - సర్పంచ్ కంట్లం సంతోష్

**సిర్పూర్ (టి), జనవరి 13 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని లోన్వెల్లి గ్రామంలో క్రీడలతో మానస కొల్లాసం కలుగుతుందని లోన వెల్లి సర్పంచ్ కంట్లం సంతోష్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన యూత్ క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటుక్రీడల్లో రాణించాలని అన్నారు. యువకులు వ్యసనాలకు బానిస కాకుండా విద్యా క్రీడలపై దృష్టి సారించాలని మాజీ జెడ్పిటిసి ధోని రవీందర్ అన్నారు. క్రీడల్లో ఉత్సాహంగా ఉంటే రాబోయే కాలంలో ఉద్యోగ అవకాశాలు యువతకు ఉంటాయని ఉపసర్పంచ్ కెడం సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం బుద్ధ సంతోష్ అంబిద నాగభూషణం ధోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆర్థిక సహాయం

**నార్నూర్, జనవరి 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన జాడే జ్యోతి కుమార్తె జాడే హర్షిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేక ఆ కుటుంబం పడుతున్న ఆవేదనను తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం పాపను నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆపదలో ఉన్న తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కోవ లక్ష్మికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బందితో స్థానిక సర్పంచ్ సమావేశం

**లింగాపూర్, జనవరి 13, ప్రభాతవార్త**

లింగపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది సమావేశంలో స్థానిక సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ హాజరు అయ్యారు. ఈ సమావేశంలో తను మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో లింగాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనితా, రాథోడ్ దత్త, హాస్పిటల్స్ సిబ్బంది తో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# వేసవిలో నిరంతర త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందించాలి

**ఉట్నూర్, జనవరి 13, ప్రభాతవార్త**

రానున్న వేసవికాలంలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ లోని ప్రాజెక్టు అధికారి చాంబర్ లో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ డి.ఈ., ఎ.ఈ.లు, ఉట్నూర్ మండల కేంద్రంలోని పంచాయితీ కార్యదర్శులు, హ్యాబిటేషన్ల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లతో నీటి సమస్య, గ్రామ పరిశుభ్రత, అంతర్గత రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నీటి సమస్యలను గుర్తించి వేసవిలో ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, సంబంధిత సమస్యలను గుర్తించి వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, గ్రామాలలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పివిటిజి గ్రామాలలో అవసరమయ్యే బోర్ వెల్ మంజూరు అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. దెబ్బతిన్న గ్రామపంచాయతీ రహదారుల మరమ్మత్తులను చేపట్టాలని శాఖ అధికారులకు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు..ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యువరాజ్ మర్మాట్

## మహిళ, బాలుడు మిస్సింగ్ కేసు నమోదు

**బెజ్జూర్, జనవరి 13, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండలంలో మహిళా మరియు బాలుడు అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. సలుగుపల్లి గ్రామానికి చెందిన బండి సుజాత (45) కొడుకు శ్రావణ్ కుమార్ (12) తో కలిసి తన తల్లి గారి గ్రామమైన మహారాష్ట్రలోని అహెరి నుండి సొంతూరికి వెళ్తున్నానని చెప్పి అహెరి నుంచి వెళ్లిందని తండ్రి దూడం మల్లేష్ మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈనెల 2వ తేదీన వెళ్లిన ఆమె భర్త బండి ప్రకాష్ వద్దకు సలుగుపల్లికి చేరకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు. వివరాలు తెలిసినవారు పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.



దుప్పట్ల పంపిణీ చేస్తున్న ఎస్ఐ మధుకర్

## స్వచ్ఛంద సంస్థల సమాజానికి వెన్నెముక

### - దుప్పట్ల పంపిణీలో పాల్గొన్న ఎస్ఐ మధుకర్
### - పాఠగూడలో 30 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ

**కెరమెరి, జనవరి 13, ప్రభాతవార్త**

చలికాలం తీవ్రత గిరిజనుల జీవనాన్ని కుదిపేస్తున్న వేళ, హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చి మండలంలోని పాఠగూడ గిరిజన గ్రామంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. మంగళవారం ఎస్సై మధుకర్, సర్పంచ్ లేతి బాయి, ఉప సర్పంచ్ రాథోడ్ నిరంజన్ దాస్ (గోపాల్) చేతుల మీదుగా గ్రామంలోని పేద ఆదిమ గిరిజన కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మధుకర్ మాట్లాడుతూ,"స్వచ్ఛంద సంస్థలు సమాజానికి వెన్నెముక లాంటివని, అవసరమైన వారికి ఇలాంటి సహాయం అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. గ్రామంలోని 30 గిరిజన కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. చలిలో ఇబ్బందులు పడుతున్న తమకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడిందని లబ్ధిదారులు తెలిపారు. హెల్పింగ్ హాండ్స్ సేవలను వారు కొనియాడారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని చివరి వ్యక్తికి సైతం సహాయం అందాలన్నదే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని వెల్లడించారు. కార్యక్రమం గ్రామంలో ఆనందాన్ని నింపగా, సేవా భావంతో ముందుకు వచ్చిన హెల్పింగ్ హాండ్స్ సంస్థపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కామన్ మ్యాన్ కామెంట్స్ పి. రాజశేఖర్, మల్లయ్య, జాఫర్ యాదగిరి. గ్రామస్తులు పావుగా, ముత్త, కెలిబి మాజీ ఉప సర్పంచ్ పవార్ జల్పత్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన వార్డు మెంబర్

## కాంగ్రెస్‌కు రాజీనామా.. బీజేపీలో చేరిన వార్డు మెంబర్

**దిలావర్పూర్, జనవరి 13, ప్రభాతవార్త:**

దిలావర్ పూర్ మండలంలోని న్యాలోలం గ్రామ 3వ వార్డు మెంబర్ ఆఫ్రీన్ సుల్తానా మంగళవారం కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. బిజెపి అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితురాలై వాటిలో చేరినట్లు తెలిపారు. దేశ అభివృద్ధి గాని రాష్ట్ర అభివృద్ధి కానీ కేవలం బీజేపీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఎవరికీ ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంద మల్లేష్, సర్పంచ్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సారంగాపూర్, జనవరి 13, ప్రభాతవార్త**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా అరైవ్ అలైవ్ - 2026 పేరిట ఈనెల 13 నుండి రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మండలం లోని జాం గ్రామంలో ఎస్ ఐ శ్రీకాంత్ హాజరై గ్రామీణ రోడ్డు భద్రత దినం సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం, భద్రత నియమాల గురించి వివరించడం జరిగింది. అంతే కాకుండా ప్రమాద బాధితుల తో మాట్లాడడం జరిగింది. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రణీత్ రెడ్డి, వినిల్ జాం సర్పంచ్ కరిపే రవళి విలాస్, ఉప సర్పంచ్ బింగి గంగాధర్, గ్రామస్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# నీటి వనరుల సంరక్షణకు చర్యలు

## - కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**

జిల్లాలో నీటి వనరులను రక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య లతో కలిసి అటవీ, నీటిపారుదల, రెవెన్యూ, మత్స్య, పర్యాటక శాఖల అధికారులతో నీటి వనరుల రక్షణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 150 చెరువులను చిత్తడి నేల (వెట్ ల్యాండ్) గా గుర్తించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులు ఆయా చెరువులను సందర్శించి అవసరమైన నివేదికలను రూపొందించి అందించాలని తెలిపారు. చెరువులు ధ్వంసం కాకుండా రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెరువులలో నీరు నిలువ ఉంటే పశువులు, జంతువులు, పక్షులకు దాహార్తి తీరుతుందని, మత్స్యకారులు చేపలు పెంచడం ద్వారా జీవనోపాధి పొందుతారని, రైతులు చెరువు ఆయకట్టు కింద పంట సాగు చేసుకుంటారని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీరు నిల్వ ఉండే శిఖం ప్రాంతాన్ని గుర్తించాలని తెలిపారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో సురక్షితంగా, పర్యావరణ హితంగా పతంగులను ఎగురవేసే గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రభాకర్, గుణవంతరావు, అశ్వక్ అహ్మద్, అటవీ, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

# గురుకుల ప్రవేశ పరీక్షల కోసం స్వేరో సర్కిల్ ప్రత్యేక కోచింగ్

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండల్ చింతగూడ గ్రామంలో ప్రారంభించిన స్వేరో సర్కిల్ ద్వారా గురుకుల ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేకంగా ఉచిత కోచింగ్ అందించనున్నట్లు స్వేరో సర్కిల్ అధ్యక్షులు దొంగ్రి సురేష్ తెలిపారు. 4వ తరగతి పూర్తి చేసి 5వ తరగతిలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కోచింగ్‌లో గురుకుల ప్రవేశ పరీక్షలకు అవసరమైన గణితం, తెలుగు, ఇంగ్లీష్, సాధారణ జ్ఞానం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. తరగతులు ప్రతి రోజూ సాయంకాలం నిర్వహించబడతాయి.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి గురుకులాల్లో ప్రవేశం సాధించేలా చేయడమే ఈ స్వేరో సర్కిల్ ప్రధాన లక్ష్యంగా దొంగ్రి సురేష్ జిల్లా స్వేరో అధ్యక్షులు తెలిపారు. పూర్తి వివరాల కొరకు 9666150136 (లెండుగురె శ్యామ్‌రావు)ను సంప్రదించాలని కోరారు.



పల్లె ప్రకృతి వనాన్ని సందర్శిస్తున్న అధికారులు

# కోసిని పల్లె ప్రకృతి వనంను సందర్శించిన అధికారులు

**కాగజ్‌నగర్ రూరల్ ,జనవరి 13, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం కోసిని పల్లె ప్రకృతి వనాన్ని మంగళవారం కాగజ్‌నగర్ ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్ కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో చేపట్టిన వృక్షారోపణ కార్యక్రమాలు, మొక్కల సంరక్షణ, నీటి వసతులు, ఫెన్సింగ్, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనులపై చర్చించి, అవసరమైన సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. గ్రామ ప్రజలకు ఉపయుక్తంగా, పర్యావరణ సమతుల్యతను కాపాడే విధంగా ప్రకృతి వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని అధికారులు సూచించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల సహకారంతో ప్రకృతి వనాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు హరిత వాతావరణాన్ని అందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగిందని, ప్రకృతి వనాన్ని గ్రామ ఆస్తిగా భావించి అందరూ కలిసి కాపాడాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ వసాకే పుల్లబాయి, హనుమంతు, గ్రామ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పోస్టల్ సిబ్బంది

# నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :**

నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ మంచిర్యాల బ్రాంచ్ క్యాలెండర్ మంగళవారం ఆవిష్కరణ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సిరికొండ సతీష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లూరి సంతోష్ కుమార్,భాస్కర్ నాగేష్, మల్లికార్జున గౌడ్, రాజేష్, భరత్, అమరనాథ్ ఇతర తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కామని శ్రీనివాస్ నియమాకం

**తాండూర్, జనవరి 13, ప్రభాతవార్త**



బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తాండూర్ కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామని శ్రీనివాస్‌ను నియమిస్తూ మంగళవారం ఏపీసీ సెక్రెటరీ సురేంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధికి శాయశక్తితో కృషి చేస్తానని తెలిపారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి డైరెక్టర్ పదవి రావడానికి కృషి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు శ్రీనివాస్ కు డైరెక్టర్ పదవి లభించడం పట్ల నాయకులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై ప్రశాంత్

# నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం: ఎస్సై ప్రశాంత్

## - నస్పూర్‌లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**నస్పూర్, జనవరి 13, ప్రభాతవార్త**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని సీసీసీ నస్పూర్ ఎస్సై ఎం. ప్రశాంత్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం సీసీసీ నస్పూర్ పరిధిలోని సంఘం మల్లయ్యపల్లి, సీసీసీ కార్నర్ ఆటో స్టాండ్ వద్ద అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్సై కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదని, నలుగురి కంటే ఎక్కువ మందిని కూర్చోబెట్టడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన ప్రయాణం కుటుంబాలకు భరోసా ఇస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**నిర్మల్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:**

నిర్మల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని మంజులాపూర్, శాస్త్రీనగర్, శ్రీనగర్, బోయవాడ, ప్రియదర్శిని నగర్ కాలనీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీనగర్ శివాలయం తో పాటు, శ్రీనగర్ హనుమాన్ ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డులలో సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, డా మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్‌తో పాటు పట్టణ బీజేపీ నాయకులు, తాజా మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



పర్యటిస్తున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

# ఎమ్మెల్యే సమక్షంలో విశ్రాంతి ఈఓ మసూద్ అలీ కాంగ్రెస్‌లో చేరిక

**ఉట్నూర్, జనవరి 13,ప్రభాతవార్త :**



పంచాయతీరాజ్ శాఖలో ఈవో గా పనిచేసి రిటైర్డ్ అయిన ఉట్నూర్ కు చెందిన మసూద్ అలీ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను కలిసి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ లో చేరిన విశ్రాంతి ఈఓ మసూద్ అలీకి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పార్టీ బలపడేలా అంకితభావంతో పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈసందర్భంగా మసూద్ అలీతో పాటు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చేరిక కార్యక్రమంలో లక్కారం గ్రామ పెద్దలు సీత గొంది ఆత్రం గంగాధర్ రావు దొర, లక్కారం మాజీ సర్పంచ్ మర్సు కోల తిరుపతి, లక్కారం ఉపసర్పంచ్ ఆరి పెళ్లి రాజేశం, వార్డు సభ్యులు కొమ్ము భీమన్న పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డా.అనిత దంపతులు

## కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సంక్రాంతి సంబరాలు

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణ కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మంగళవారం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత దంపతులు ఆధ్వర్యంలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారికీ ప్రథమ ద్వితీయ తృతీయ, స్పెషల్ కాన్సిలేషన్ బహుమతులు అందించారు. అనంతరం గాలిపటాలు ఎగురవేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతురాజుల లక్ష్మణ్, చంకాపూర్ గణపతి, రాజు,జగన్, గోపి,రవి,హాస్పుటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మంచిర్యాల, జనవరి 13, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి హాజరై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి బూత్ లో11 మంది కార్యకర్తలతో బూతు నిర్మాణం జరగాలని ప్రతి బూతులో వన్ కీ బాత్ ఇంచార్జ్ ప్రముఖులను నియమించి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు కృష్ణమూర్తి కార్యక్రమం కన్వీనర్ కోకన్వీనర్లు మాచర్ల సంతోష్ దేవర్శైన సంజీవరావు జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు భూత అభియాన్ కన్వీనర్ కోకన్వీనర్లు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**తాండూర్, జనవరి 13, ప్రభాతవార్త :**

క్రీడల్లో యువత పాల్గొని రాణించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసీ కొల్లాసానికి, శారీరిక దారుఢ్యానికి, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్ రావు, రవీందర్ రెడ్డి, ఎండి ఈసా, మురళీధర్ రావు, తిరుపతి, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

### స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో

# పరివర్తన్ - నాయకత్వ మార్పు శిక్షణా కార్యక్రమం

**జన్నారం, జనవరి 13, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ విజన్ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రము లోని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో పరివర్తన్ - నాయకత్వ మార్పు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించే వికసిత్ భారత్ జాతీయ దృష్టికి తన వంతు సహకారంగా, స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో రెండవ సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 25 మంది పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ తాజా సెషన్‌తో కలిపి, పరివర్తన్ ఉద్యమం ఇప్పటివరకు మొత్తం 55 మంది పాఠశాల కరస్పాండెంట్లను ప్రభావితం చేసింది. ఇందులో ముందస్తు సెషన్‌లో పాల్గొన్న 30 మంది, ఈ సెషన్‌లో పాల్గొన్న 25 మంది కలిసి, వ్యవస్థాపితంగా నడిచే, దూరదృష్టి కలిగిన విద్యాసంస్థలను నిర్మించే ప్రయాణంలోభాగస్వాములయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమం భారత విద్యావ్యవస్థను ఎదుర్కొంటున్న ఒక మౌలిక ప్రశ్నపై దృష్టి సారించింది. కొన్ని విద్యాసంస్థలు దశాబ్దాల పాటు అభివృద్ధి చెందుతుంటే, నిజాయితీగా శ్రమిస్తున్న అనేక సంస్థలు ఎందుకు ముందుకు సాగలేకపోతున్నాయిఈ ప్రశ్నకు సమాధానంగా, పాల్గొన్న వారు రోజువారీ సమస్యల పరిష్కారానికి మాత్రమే పరిమితమవకుండా, వ్యవస్థ నిర్మాణం, సంస్థాగత సంస్కృృతి స్పష్టత, దీర్ఘకాలిక దృష్టి వంటి అంశాలపై ఆలోచించేలా మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా. ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ కేవలం మౌలిక సదుపాయాలు లేదా విధానాల ద్వారా మాత్రమే సాధ్యం కాదని, శక్తివంతమైన, నైపుణ్యంతో కూడిన, విలువలతో నడిచే యువతను తీర్చిదిద్దినప్పుడే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అటువంటి యువత బలమైన దృష్టి, క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యాలతో నడిచే పాఠశాలల నుంచే వెలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. దూరదృష్టి గల విద్యాసంస్థల నిర్మాణంపై సంపూర్ణ స్పష్టత అందించేందుకు, పరివర్తన్ - పార్ట్ బీ సెషన్‌ను ఫిబ్రవరి 8న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సెషన్‌లో ఇప్పటివరకు పాల్గొన్న మొత్తం 55 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ రెండో భాగం శిక్షణలో ముఖ్యంగా దృష్టిని వ్యవస్థలు, ఎస్ఓపీలు, రోజువారీ క్రమశిక్షణలుగా మార్చడంవ్యక్తులపై ఆధారపడకుండా నిలకడగా ముందుకు



సాగే సంస్థలను నిర్మించడం, ఉద్యోగార్థులను మాత్రమే కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములైన విద్యార్థులను తయారు చేసే పాఠశాల సంస్కృృతిని ఏర్పరచడం,అనే అంశాలపై లోతైన చర్చలు జరిపారు. పరివర్తన కార్యక్రమం, వికసిత్ భారత్ ఆత్మతో పూర్తిగా అనుసంధానమై, భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే, బలమైన స్వభావం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన కలిగిన యువతను తయారు చేసే విద్యా వ్యవస్థలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. పాఠశాల నాయకుల నుంచి లభిస్తున్న విశేష స్పందనతో, పరివర్తన ఇప్పుడు కేవలం ఒక శిక్షణా కార్యక్రమంగా కాకుండా, దేశ భవిష్యత్తుకు దోహదపడే విద్యాసంస్థలను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఒక నాయకత్వ ఉద్యమంగా రూపుదిద్దుకోవాలని ఆకాక్షించారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జన్నారం, జనవరి 13, ప్రభాతవార్త**

పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఐక్యత, సంస్కృృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించడంలో ఇలాంటి క్యాలెండర్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సమాజ అభివృద్ధికి సంఘ సభ్యులు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు ఎంబడి సత్యం మాట్లాడుతూ, సంఘం చేపడుతున్న సామాజిక, సేవా కార్యక్రమాలు ప్రజల్లో మంచి గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో యువతను ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం శ్రీనివాస్,ఆకుల రాజేందర్, కరుకూరి చంద్ర మోళి, బొడ్డు తిరుపతి, సింగతి మురళి, వడ్డే రాజమోళి, అక్కల రమేష్, విశ్వం అడ్వకేట్ జన్నారం మండల సంఘ నాయకులు ముత్యం సతీష్ , బెడద గోపాల్, కుదిరే వెంకన్న, పేరం శ్రీనివాస్, తోట లచ్చన్న, కానిగంటి లక్ష్ముుుుుణ్ వర్మ, దాసరి తిరుపతి, బొలిశెట్టి భూమన్న, పోషన్న , దేవన్న, రాజేందర్, హరీష్ , సాయి,తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే, సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

### - సన్నద్ధత పూర్తిచేయాలి: మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ

**మందమర్రి, జనవరి13, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రిపబ్లిక్ డే వేడుకలు మరియు తేది 28.01.2026 నుంచి 31.01.2026 వరకు జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను జాప్యం లేకుండా పూర్తి చేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం మంగళవారం రోజున స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో పలు విభాగాల ఉన్నతాధికారులతో జీఎం ఎన్. రాధాకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.ఎం. మాట్లాడుతూ, మందమర్రిలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో రిపబ్లిక్ డే వేడుకలను వైభవంగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆర్.కే.-01ఏ గని సమీపంలో జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. జాతరకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలని స్పష్టం చేశారు. భద్రత, పారిశుద్ధం, తాగునీరు, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్.ఓ. టు జీఎం జి.ఎల్. ప్రసాద్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ డీవై జీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి, డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పీఓ సత్యనారాయణ, డీజీఎం (ఐడీ) కిరణ్ కుమార్, సివిల్ ఎస్ఈ రాము, డీజీఎం (ఈ అండ్ ఎం) ఏరియా వర్క్‌షాప్ దూప్ సింగ్, డీవైపీఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయ్, డీవై మేనేజర్ (ఐటీ) రవి, పలు విభాగాల అధికారులు మరియు అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఎస్‌జీఎఫ్ బాలుర అండర్ 19 సాఫ్ట్‌బాల్ విజేత మెదక్ జిల్లా జట్టు

## నిజామాబాద్ ద్వితీయ బహుమతి - తృతీయ బహుమతి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు

**బెల్లంపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర బాలుర గురుకుల విద్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న అండర్ 19 రాష్ట్ర బాలుర సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం అట్టహాసంగా ముగిశాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం వరకు జరిగిన ఫైనల్ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు రాష్ట్ర ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెల్చుకుంది. ఈ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఈ పోటీల్లో ఓవరాల్ రాష్ట్ర ఛాంపియన్షిప్ ను మెదక్ జిల్లా జట్టు గెలుచుకుంది. ద్వితీయ స్థానాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు, తృతీయ స్థానాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు కైవసం చేరుకున్నాయి.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టుకు మెడల్స్ అందజెస్తున్న అతిధులు

### ఓటమితోనే గెలుపుకోసం పోరాడుతారు...

**- సర్పంచ్ వంగ రామన్న గౌడ్**

బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర బాలుర గురుకుల పాఠశాలలో ముగిసిన అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన బాలుర సాఫ్ట్బాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం పాఠశాల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. బహుమతి ప్రధానోత్సవానికి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 జిల్లా కార్యదర్శి బొంకూరు బాబురావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తాళ్ల గురిజాల సర్పంచ్ వంగ రామన్న గౌడ్ మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా వాలిబాల్ క్రీడాకారుడిగా ఎన్నో పథకాలు పొంది సింగరేణిలో 20 పర్యాయాలు కోల్ ఇండియా బహుమతులు కూడా గెలుచుకున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారునికి ఓటమి తప్పదని ఓటమి ద్వారానే విజయం కోసం పోరాడుతారని ఈ విషయాన్ని ప్రతి క్రీడాకారుడు గ్రహించాలని సూచించారు. బెల్లంపల్లి పట్టణం క్రీడాకారులకు పుట్టిన ఇల్లు అని తమ గ్రామం తాళ్ల గురజాలలో 100 మంది వాలిబాల్ క్రీడాకారులు ఉన్నారని, వారు అనేక స్థాయిలో విజయాలు సాధిస్తూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. అనంతరం రాష్ట్ర సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ సాధించిన మెదక్ జిల్లా జట్టుకు ట్రోఫీని, ద్వితీయ స్థానం సాధించిన ఉమ్మడి నిజాంబాద్ జిల్లా జట్టుకు, తృతీయ స్థానం సాధించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్లకు సర్పంచ్ షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 క్రీడా పోటీల రాష్ట్ర పరిశీలకుడు ఎం. గంగ మోహన్, మెదక్ జిల్లా అండర్ 19 సాఫ్ట్ బాల్ మేనేజర్ మంతెన సమ్మయ్య, టీఎస్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్తయ్య, ఉప సర్పంచ్, డాకూరి సురేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు సునీత, నిజామాబాద్ జిల్లా టీం మేనేజర్ నరేష్, కోచ్ సాయి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీం మేనేజర్ ఎం డీ యాకుబ్, కోచ్ కోట యాదగిరి, అసిస్టెంట్ కోచ్ అల్లూరి వామన్, ఫిజికల్ డైరెక్టర్లు యునస్ పాషా, బండి రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి చాంద్ పాషా, ఎస్ కే రాజ్ మహమ్మద్, గురువేందర్ సింగ్, ప్రతాప్, ప్రవీణ్ పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ అనంతరం సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడైన సర్పంచ్ వంగ రామన్న గౌడ్ ను నిర్వాహకులు అతిధులు ఘనంగా సన్మానించారు.

## మైనార్టీ గల్స్ స్కూల్‌పై తప్పుడు ప్రచారం తగదు

### - పాఠశాల తల్లిదండ్రుల స్పష్టీకరణ

**బెల్లంపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారం తగదని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె. మాధవి, పీ. స్రవంతి, మైమున్నా తస్లిమ్, ఎండి మహమ్మద్, ఎండి గౌస్, హామీమ్, పీక లక్ష్మణ్‌లు మాట్లాడారు. ఈనెల 1వ తేదీన తల్లిదండ్రుల అనుమతితోనే విద్యార్థులను పక్కనే ఉన్న ఎగ్జిబిషన్ కు పాఠశాల సిబ్బంది తీసుకుపోయారని వారు పేర్కొన్నారు. పిల్లలను ఎగ్జిబిషన్ తీసుకువెళ్లేందుకు ఒక్కొక్క విద్యార్థికి తామే 150 రూపాయలు కూడా ఇచ్చామని విద్యార్థుల తల్లి దండ్రులు పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌కు వెళ్లిన సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాలేదని ఫుడ్ పాయిజన్ అయినట్లు కొందరు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో ఎంతో సౌకర్యవంతంగా ఉన్న భవనంలో కొనసాగుతున్న పాఠశాలలో మంచి విద్యాబోధన జరుగుతుందని విద్యార్థులకు ఈ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంత మంచి పాఠశాలను కావాలని కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు వివరించారు. ఇలాంటి వారిపై జిల్లా ఉన్నతాధికారులు తగు విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు షహీన్, షబానా తబుస్సు షమీం శారద తదితరులు పాల్గొన్నారు.






ఆర్టీవోకు వినతి పత్రం ఇస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

## రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆదుకోండి

**మంచిర్యాల, జనవరి 13, ప్రభాతవార్త**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు పూర్తిగా తగ్గిపోయి దృష్ట్యా మంగళవారం రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డి, మంచిర్యాల రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ గోపి క్రిష్ణాకి వారి కార్యాలయంలో కలిసి రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు నిండుకున్నాయని వివరిస్తూ, రక్తం అందక పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని వివరిస్తూ ప్రస్తుత నిలువల లేమిని దృష్టిలో పెట్టుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసం నేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్ దినోత్సవాలలో బాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు.దానికి గోపి క్రిష్ణా స్పందించి త్వరలో ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నడు లేని విదంగా ప్రస్తుతం రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు అట్టడుగు స్థాయికి తగ్గిపోయాయి, ప్రతి రోజు కనీసం 30 యూనిట్ల రక్తం అవసరమున్న స్తితిలో కనీస యూనిట్ల రక్తం ఇవ్వలేని స్తితి వుంది. కావున ఈ ఆపత్కాల సమయములో రక్త దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యా సంస్థలు, రాజకీయా నాయకులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల యాజమాన్యాలు, స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వాహకులు ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే మీరు రక్త దాన శిబిరాలు నిర్వహించినట్లయితే రక్తం అదుబాటులోకి వచ్చి రక్త హీనతతో బాదపడుతున్న వారి ప్రాణాలు కాపాడినవారు అవుతారని కోరారు.



వార్త నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్

## వాస్తావాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముందుంటారు

**ఆసిఫాబాద్, జనవరి 13, ప్రభాతవార్త**

వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముందుంటారని ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో వార్త పత్రికకు సంబంధించిన 2026 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజలకు వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా నిలబడల్లాన్నారు. పత్రికల్లో ప్రచురితం అయ్యే వార్తలు ప్రజలను చైతన్య పరిచేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొమురయ్య, పోలీస్ సిబ్బంది, వార్త పత్రిక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీధర్ పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## యువత క్రీడల్లో రాణించాలి

**నేరడిగొండ, జనవరి 13, ప్రభాతావార్త**

వాలీబాల్ టౌర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నెరడిగొండ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో యువకులు నిర్వహించిన నాయక్ యూత్ వాలీబాల్ టౌర్నమెంట్ ముగింపులో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన మొదటి బహుమతి కుంటాల కె వారికి రూ. 10,111, రెండవ బహుమతి జీడిపల్లి వారికి రూ. 7,111ల బహుమతులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో రాణించాలని, ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న అన్నాల అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన పత్తి రెడ్డి

**సారంగాపూర్, జనవరి 13,ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 16 శుక్రవారం నాడు నిర్మల్ జిల్లాలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, నిర్మల్ జిల్లా జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, తెలిపారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మట్ బ్యారేజ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వివరించారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. అలాగే నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కూడ పరిశీలించినరు కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిషోర్,ఏ ఇ శ్రీనివాస్,నిర్మల్ జిల్లా అధికారులు,నాయకులు దశరథ్ రాజేశ్వర్, గంగారెడ్డి,తదితరులు ఉన్నారు.



### త్రాగునీటి ఇబ్బంది లేకుండా

# పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, జనవరి 13, ప్రభాతవార్త**

వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి మిషన్ భగీరథ, ఇంట్రా, గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులతో వేసవిలో నిరంతర త్రాగునీటి సరఫరా కొరకు చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ సేవ అంకలన్ పథకం క్రింద జిల్లాలో 15 గ్రామ పంచాయతీలు ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 20వ తేదీన సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి త్రాగునీటిపై చర్చించాలని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రతి త్రాగునీటి వనరులను తనిఖీలు నిర్వహించాలని, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్ లైన్ల మరమ్మత్తులు చేపట్టాలని, ప్రతి ఇంటికి సిద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా గ్రామాలలో సర్పంచ్ ల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మిషన్ భగీరథ ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిద్ధిక్, గ్రిడ్ ఈ ఈ రాకేష్, డిఈఈ లు, ఎఈ లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి మిడివెల్లి రాజ్ కుమార్

## ప్రయాణికుల కష్టాలు తీర్చాలి: సిపిఎం డిమాండ్

**- సిసిసి కార్నర్‌లో బస్సు షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ కోసం నిరసన**

**నస్పూర్, జనవరి 13, ప్రభాతవార్త**

నస్పూర్ మండల కేంద్రంలోని సిసిసి కార్నర్ వద్ద బస్సు షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మంగళవారం నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మిడివెల్లి రాజ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పనుల వల్ల తొలగించిన బస్సు షెల్టర్‌ను పునరుద్ధరించకపోవడంపై మండిపడ్డారు. ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చిన్నపిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిరసనలు చేసినా, వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు. కనీస అవసరమైన పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సంజీవ్, గంగాధర చారి, నరసయ్య పాల్గొన్నారు.



## అక్రమ కలప పట్టివేత

**జన్నారం, జనవరి 13, ప్రభాతవార్త**

జన్నారం మండలం కలమడుగు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 14 టేకు దుంగలను పట్టుకున్నట్లు ఇంధన పల్లి ఎఫ్ఆర్‌వో లక్ష్మీనారాయణ తెలిపారు. కలమడుగు గ్రామంలో అక్రమ కలప నిల్వ ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఇంధన పల్లి అటవీ సిబ్బంది దాడి చేసి 14 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కలప విలువ సుమారు అరవై వేల రూపాయల వరకు ఉంటుందని ఎఫ్ఆర్‌వో లక్ష్మీనారాయణ తెలిపారు. ఇట్టి కలప వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిసిందని, ఇతర వివరాల కోసం విచారణ చేపట్టామని తెలిపారు. ఇందులో ఎఫ్ఆర్‌వో లక్ష్మీనారాయణ, ఎఫ్ఎస్‌వోలు రవి, హన్మంతరావు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**మంచిర్యాల, జనవరి 13, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సంబరాలను పురస్కరించుకుని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ తిలక్ నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జావిద్ నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్రరు శంకర్,పడాల రవీందర్,పడాల శ్రీనివాస్, నాయకులు వేణు గోపాల్,రామగిరి శ్రీకాంత్, 23వ డివిజన్‌కి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## హెల్మెట్ ప్రాణ కవచం-నిరక్ష్యం వద్దు

**- ఎస్పై జగదీశ్వర్ రెడ్డి**

**వేమనపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రారంభించిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమనపల్లి, సుంపుటం గ్రామాలలో ఎస్పై జగదీశ్వర్ రెడ్డి రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాణం విలువైనదేనని, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిరక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని ప్రజలకు సూచించారు. హెల్మెట్ లేకపోతే గాయాల తీవ్రత భయంకరంగా ఉంటాయని అన్నారు. సదస్సు అనంతరం గ్రామస్తులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి సర్పంచ్ వుప్పలపు సాయికృష్ణ, సుంపుటం సర్పంచ్ దుర్గం భాగ్యలక్ష్మి తిరుపతి, ఉప సర్పంచ్ దందెర మహేష్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే

**దిలావర్పూర్, జనవరి 13, ప్రభాతవార్త:**

దిలావర్పూర్ మండలంలోని బన్సపల్లి గ్రామానికి చెందిన గడ్డం భూమవ్వ రూ 14,500, గడ్డం సునీత 55 వేల చెక్కులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ముఖ్యమంత్రి సహాయానిధి వరం లాంటిదని అన్నారు. తనను నమ్ముకున్న వారి వెంట ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నరేష్, మాజీ సర్పంచులు జంగం వీరేష్ కుమార్, పోల విక్రమ్, బాధితులు తదితరులు ఉన్నారు.

## 17న ఆర్.కె I సమ్మక్క జాతర దుకాణాల వేలం

**రామకృష్ణాపూర్, జనవరి 13, ప్రభాతవార్త**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్.కె 1ఏ గని సమీపంలోని అటవీ ప్రాంతం సింగరేణి యాజమాన్యం ఈ నెల 28 నుండి 31 వరకు సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహిస్తుంది. ఈ జాతరలో వాహనాల పార్కింగ్, కళ్యాణ కట్టా (తల నీలాలు), బంగారం (బెల్లం) తుకాలు, కొబ్బరికాయలు, ఇతర దుకాణాలు పెట్టుకోదలచిన ఉత్సాహవంతులైన వ్యాపారస్తులు, ప్రజలు ఈ నెల 17 (గురువారం)న ఉదయం 10 గంటల నుండి మందమర్రి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ ఆవరణలో వేలం పాట నిర్వహించెందుకు యాజామాన్యం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. 1000 రూపాయల డిపాజిట్ (ధరావత్) చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సి ఉంటుంది. ఉత్సాహవంతులైన ప్రజలు, యువకులు వేలం పాటలో పాల్గొని దుకాణాలు దక్కించు కోవాలని కోరారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేశం**

**తాండూర్, జనవరి 13, ప్రభాతవార్త**

మహిళలు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేశం అన్నారు. పెగడపల్లి గ్రామంలో అభినయ గ్రామ సంఘం సభ్యులకు పెరటి కోళ్ల పెంపకం పథకం ద్వారా మంజూరైన 500 కోళ్లను గ్రూప్ సభ్యులకు మంగళవారం సర్పంచ్ అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఒక కోడికి రూ.130లు చొప్పున సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందన్నారు. వెలుగు ఏపీఎం శ్యామల మాట్లాడుతూ మండలానికి 250 యూనిట్ల పేరడి కోడ్లు మంజూరయ్యాన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల్లూరి సంగీత, సీసీ రాజేశ్వరి, వివిఏ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు పెరటి కోళ్లను పంపిణీ చేసినసర్పంచ్ ఆకుల వెంకటేశం

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. ఇంటికి తాళం వేసి వెళ్లకముందు ఇది మర్చిపోకండి!

- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. ప్రమోద్‌రావు



మంచిర్యాల, జనవరి 13, ప్రభాతవార్త

మంచిర్యాల పట్టణవాసులందరు సంక్రాంతి పండగకు ఊరు వెళ్లే ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని పట్టణ సిఐ ఎస్. ప్రమోద్ రావు తెలిపారు. తెలంగాణలో సంక్రాంతి పండుగ సెలవుల్లో సొంతూళ్లకు వెళ్లే ప్రజలు ఇంటి భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన పోలీస్ రక్షణ సూత్రాలు దొంగతనాలు జరగకుండా ఈపాయింట్లు పాటించాలని, ఊరు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం ఇవాలని, ఇంటి వివరాలు చిరునామా, ఎంత రోజులు లేరు తెలియజేయాలని, పోలీసులు ప్రత్యేక గస్తీ పెడతారు. విలువైన బంగారం, నగదు ఇంట్లో ఉంచకండి, బ్యాంకు లాకర్‌లో భద్రపరచండి. ఇంటి మెయిన్ డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ లైట్లు, డోర్ సెన్సార్లు ఫిట్ చేయండని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి మొబైల్‌లో లైవ్ చూడగలిగేలా చేసుకోవాలని, తలుపులు, గ్రిల్స్, గవాక్షాలకు బలమైన తాళాలు వేయాలని, ఇంటి ముందు దినపత్రికలు, పాల ప్యాకెట్లు, కుర్చీలు పేరుకుపోకుండా, పొరుగువారికి లేదా రిలేటివ్‌లకుకీ ఇచ్చి ఇంటిని చూసుకోమని, ఇంటి ముందు చెత్త, కుర్చీలు, కారు పార్క్ చేసి ఉంచకండా, ఖాళీ ఇల్లని తెలియకుండా, ఒక గదిలో లైటు ఆటోమేటిక్ టైమర్‌తో రాత్రి వెలిగేలా చేయాలని, మెయిన్ డోర్ తాళం కనబడకుండా కర్టెన్ లేదా స్క్రీన్ వేసి, ఇంటి కీ ఒరిజినల్‌ను వెంట తీసుకెళ్లండం, డూప్లికేట్ ఇంట్లో ఉంచకపోవడం, ఇంటి చుట్టూ మోషన్ సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం, వాహనాలను ఇంటి లోపలే పార్క్ చేయాలని, రోడ్డు మీద ఉంచకండ ఉండడం, సోషల్ మీడియాలో ఊరికి వెళ్తున్నాం అని పోస్ట్ చేయకూడదని, పొరుగువారితో సంప్రదింపు నంబర్లు షేర్ చేసుకోవాలని, ఇంటి బయట గ్యాస్, ఎలక్ట్రిక్ కనెక్షన్లు ఆఫ్ చేయండి అవసరమైతే అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేయాలని, పండుగ సమయంలో పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు సేవ్ చేసుకొండి 100, 112 ఇంటి వద్ద అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులు గమనిస్తే ఫోటో తీసి పోలీసులకు పంపాలని. బ్యాంకు లాకర్ లేకపోతే విలువైన వస్తువులను సేఫ్ లాకర్‌లో ఉంచండని, ఇంటి చుట్టూ బాధ్యతాయుత పొరుగువారి వాచ్ కమిటీ ఏర్పాటు చేయండం, రాత్రి సమయంలో ఇంటి లైట్లు ఆన్ ఆఫ్ అయ్యేలా టైమర్ ఉపయోగించాల ని, గేట్, కాంపౌండ్ వాల్ బలంగా ఉండేలా చూసుకోవాలని, ఇంటి బయట ఏ సంకేతాలు పూలు, రంగవల్లి పెట్టవద్దు అని ఖాళీ అని తెలియకుండా పొరుగువారు ఇంటి ముందు నీరు పోసి, శుభ్రం చేసేలా చేయాలని, ఇంటి లోపల బీరువా, బ్యాగ్‌లు కనబడకుండా దాచడం, తిరిగి వచ్చిన వెంటనే ఇంటిని చెక్ చేసి ఏమైనా అనుమానం ఉంటే పోలీసులకు తెలియజేయా లని, పండుగ సంతోషంతో పాటు ఇంటి భద్రతను మరచిపోకండి-జాగ్రత్తే మంచిదని, ఈ చర్యలు పాటిస్తే దొంగతనాల రిస్క్ బాగా తగ్గుతుందని, సురక్షితంగా సంక్రాంతి జరుపుకోవాలని మంచిర్యాల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ప్రమోదరావు పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెల్ట్ షాపులలో ఆకస్మికంగా పోలీసుల తనిఖీలు

- పెద్దఎత్తున మద్యం పట్టివేత
- బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద కేసులు నమోదు

రామకృష్ణాపూర్, జనవరి 13, ప్రభాతవార్త



పట్టణంలోని గాంధీ నగర్, రామ్ నగర్, కనకదుర్గ కాలనీ, ఆర్.కె 4 గడ్డ, శాంతి నగర్, అబ్రహం నగర్, లెనిన్ నగర్, జోడువంపుల ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా, చైతన్య కాలనీ, తిలక్ నగర్ మొదలగు కాలనీలలో ఉన్న బెల్ట్ షాప్ లలో ఏకకాలంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్సై.. భూమేష్ తన సిబ్బందితో కలిసి ఏకకాలంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని పలు కాలనీలలో ఉన్నటువంటి బెల్ట్ షాప్ (మద్యం గొలుసు దుకాణాలు) మీద ఆకస్మిక తనిఖీలు చేయగా, పెద్దగాఎత్తున మద్యం పట్టుబడింది. ఈ సందర్భంగా ఎస్సై.. భూమేష్ మాట్లాడుతూ పట్టణంలో బెల్ట్ షాప్స్ (గొలుసు దుకాణాలు) నడుపుతున్న వారిని పట్టుకున్నామని వారందరి మీద కేసులు నమోదు చేశామని, వారందరి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా బెల్ట్ షాపులు పెట్టిన, అక్రమంగా మద్యం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా తమ పద్ధతులు మార్చుకోకపోతే కేసులు నమోదు చేస్తూ, బైండో వర్ కూడ చేస్తామని, ఇకనైనా బెల్ట్ షాపులు మూసివేసుకోవాలని లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎస్సై.. భూమేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళజాత ప్రదర్శనతో బ్యాంకింగ్ సేవలపై అవగాహన

వేమనపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

వేమనపల్లి మండలంలోని ముల్కలపేట గ్రామంలో మంగళవారం నాబార్డ్ వారి సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళజాత బృందం వారు రైతులకు, స్వయం సహకార సంఘం సభ్యులకు, గ్రామస్తులకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకులో ఉన్నటువంటి స్కీములు, పథకాల, రుణాల లోన్స్ ల గురించి ముఖ్యంగా సామాజిక భద్రత పథకాల గురించి జీవనజ్యోతి బీమా యోజన పథకం, సురక్ష బీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం ఇన్సూరెన్స్‌ల పథకాల గురించి పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఈ సందర్భంగా నీల్వాయి బ్యాంకు మేనేజర్ శివశంకర్ మాట్లాడుతూ ఖాతాదారులకు ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు పని తీరు ఖాతాదారుల సమస్యల పరిష్కారం కొరకు ఫిర్యాదు చేయాల్సిన అధికారులు వారి టోల్ ఫ్రీ వివరాల గురించి తెలియజేశారు. అందరూ డిజిటల్ లావాదేవీలు ఉపయోగించుకోవాలని పంట రుణాలు సకాలంలో చెల్లించాలని, చెల్లించనిచో అధిక వడ్డీ కట్టాల్సి ఉంటుందని తెలిపారు. ద్వారా సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 18-50 సంవత్సరాల వారికి రూ. 436 చెల్లించి 2లక్షల బీమా, బ్యాంకు ఎటిఎం కార్డు కలిగి ఉన్న వారికి ప్రమాదవశత్తు మరణిస్తే 2 లక్షల బీమా సౌకర్యం వివిధ బీమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, కళజాత బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది



గ్రామాల్లో తనిఖీలు చేస్తున్న ఎంపీఓ

## గ్రామ పంచాయతీల్లో

# ఎంపీఓ తనిఖీలు

- యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా పలు కీలక సూచనలు

మందమర్రి, జనవరి 13, ప్రభాతవార్త

మందమర్రి మండల పంచాయతీ అధికారి ఎం. సత్యనారాయణ మంగళవారం రోజున మందమర్రి మండలంలోని మామిడిగట్టు మరియు వెంకటాపూర్ గ్రామ పంచాయతీలను యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శించి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి నుంచి ఇంటికి చెత్త సేకరించే సమయంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు గన్ని సంచులు అమర్చి, తడి చెత్త-పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని తెలిపారు. కంపోస్టు షెడ్‌లో వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి, ఈ నెలాఖరులోగా 100 శాతం వసూలు పూర్తి చేయాలని సూచించారు. రిజిస్టర్లు, ట్రేడ్ లైసెన్సులు అప్డేట్, అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా మెయింటైన్ చేసి, అప్డేట్‌గా ఉంచాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను వెంటనే రెన్యువల్ చేయించాలని మరోసారి గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆర్.టి.ఐ. దరఖాస్తులకు వెంటనే సమాధానాలు ఇవ్వాలని, అలాగే అన్ని గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న ఫైనాన్షియల్, నాన్-ఫైనాన్షియల్ ఆడిట్ పేరాలు డ్రాప్ చేయించుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం విధులకు హాజరై ఉదయం 9 గంటలలోపు పి.ఎస్. యాప్‌లో అటెండెన్స్, డి.ఎస్.ఆర్. నమోదు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులకు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ తనిఖీ పర్యటనలో ఎంపీఓతో పాటు పంచాయతీ కార్యదర్శులు పి. సంధ్యారాణి, కె. ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

- డి.వై.సి.ఎం.ఓ డాక్టర్ మధు కుమార్

రామకృష్ణాపూర్, జనవరి 13, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారికి మన వంతు సహాయం చేయడం మానవత్వానికి ప్రతీక అని, మానవ సేవే మాధవ సేవా అని సింగరేణి ఏరియా ఆసుపత్రి డి.వై.సి.ఎం.ఓ డాక్టర్ మధు కుమార్ అన్నారు. రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలపాలయ్యాడు. రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు, ఆయాలు, కార్యాలయ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు తమ వంతు ఆర్థిక చేయూత గా 53,850 రూపాయలు సేకరించారు. మంగళవారం బాధితుడి కుటుంబ సభ్యులకు సేకరించిన మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివై సీఎంఓ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చిన హాస్పిటల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. మానవత్వం తో మనకు తోచిన సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. తోటి వారితో స్నేహ పూర్వకంగా ఉండాలని, విధి నిర్వహణలో క్రమ శిక్షణ కలిగి ఉండాలని కోరారు. మేకల రాజయ్య, నాగేంద్ర బట్టుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్రన్ విజయలక్ష్మి, ఆఫీసు సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎండి మదార్ సాహెబ్, ఇతర డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు, ఆయాలు, కాంట్రాక్టు సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. గాయపడ్డ ఉద్యోగి రాకేష్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియజేయాలి

రామకృష్ణాపూర్, జనవరి 13, ప్రభాతవార్త

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోని ముసాయిదా పోలింగ్ కేంద్రాల పై ఎవరికైన అభ్యంతరాలు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపాలిటి పరిధిలో 22 వార్డులకు గాను 45 పోలింగ్ స్టేషన్‌లతో ముసాయిదా జాబితాను మున్సిపాలిటీ ఆవరణలో ప్రచురించినట్లు తెలిపారు. 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అభ్యంతరాలను వ్రాత పూర్వకంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల విజేతలను అభినందించిన పిడీ

**- సత్తాచాటిన ఐటిడిఏ ఉట్నూర్ విద్యార్థులు**

ఉట్నూర్, జనవరి 13, ప్రభాతవార్త :

ఇటీవల ఏటూనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో విజేతలను ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్ అభినందించారు. మంగళవారం ఉట్నూరులోని కార్యాలయంలో పోటీల్లో గెలుపొందిన కప్పులను అందజేసిన సందర్భంగా అయినా పీడీ,పీఈటీలు ప్రధానోపాధ్యాయులు అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ ఉట్నూర్1 క్రీడాకారులు అన్ని క్రీడాంశాల్లో సత్తా చాటడం ఆనందంగా ఉందన్నారు. అథ్లెటిక్స్ లో 16 బంగారం 12 వెండి 11 కవచం పథకాలు సాధించాను అన్నారు, ఆర్చరీలో రెండు బంగారం నాలుగు వెండి రెండు కవచ పథకాలు గెలుపొందారు అని చెప్పారు, ఖో ఖో లో 14 17 ఏళ్ల విభాగం బాలురు జట్లు వాలీబాల్ 14 ఏళ్ల విభాగం బాలికల జట్లు విజేతలుగా నిలిచి బంగారు పతకాలను సాధించాలని పేర్కొన్నారు, ఎన్ని కాయిట్లో ఒక బంగారం రెండు వెండి ఒక కవచ పథకాలు గెలుపొందారని ఎన్ని కాయిట్లో ఒక బంగారం రెండు వెండి ఒక కవచ పథకాలు గెలుపొందారని వివరించారు, క్యారమ్స్ లో రెండు బంగారం ఒక కవచం పథకం సాధించారని తెలిపారు చెస్లో ఒక బంగారం రెండు వెండి ఒక కవచం పథకాలను అందుకున్నారని చెప్పారు, కబడ్డీ బాలురు విభాగంలోనూ ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు,ఐటిడిఏ ఉట్నూర్ జట్లు అన్ని క్రీడాంశాల్లోనూ రాణించి విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించేలా ఆశ్రమ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలని, అందుకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో డిడి జాదవ్ అంబాజీ క్రీడల అధికారి కె పార్థసారథి ప్రధాన ఉపాధ్యాయుడు ఆత్రం భాస్కర్, జి చందన్, రాథోడ్ ప్రకాష్, జాదవ్ ప్రేమ్ దాస్, కృష్ణారావు, ఉత్తమ దాస్,జాదవ్ హేమంత్, మధుసూదన్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి పి రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులను చూపిస్తున్న పీడీ లు

# జాతీయ బాక్సింగ్ రింగ్‌లో కాగజ్‌నగర్ కుమార్తె సత్తా

**- ధైర్యానికి పేరు వంగరి నితిక్ష - నేషనల్ బాక్సింగ్‌లో వెండి పతకం**

కాగజ్‌నగర్, జనవరి 13, ప్రభాతవార్త

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం డీఏవీ లక్ష్మీ మ్రపత్ సింగానియా పబ్లిక్ స్కూల్ కి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని వంగరి నితిక్ష జాతీయ స్థాయిలో తన సత్తా చాటింది. డిల్లీలో ఇటీవల నిర్వహించిన డీఏవీ జాతీయ క్రీడా పోటీలు-2025లో బాక్సింగ్ (అండర్14, 48-50 కిలోల విభాగం)లో అద్భుతంగా పోరాడి వెండి పతకం సాధించి పాఠశాలకు, కాగజ్‌నగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. చిన్న వయస్సులోనే అసాధారణమైన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో రాష్ట్ర స్థాయి పోటీలను దాటుకుని జాతీయ వేదికపై మెరిసిన నితిక్ష, బాక్సింగ్ రింగ్‌లో తన ధైర్యసాహసాలను చాటుతూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ప్రతి బౌట్‌లోనూ ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఆమె, నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం విశేషంగా నిలిచింది. ఈ విజయానికి ఆమె తల్లిదండ్రులు వంగరి రవి మరియు వంగరి సాగారికల పాత్ర కీలకమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. "మహిళ" అనే పరిమిత భావనకు అతీతంగా, కుమార్తెను ఒక ధైర్యవంతమైన క్రీడాకారిణిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో, అన్ని ఆర్థిక, శారీరక, మానసిక కష్టాలను ఎదుర్కొని నిరంతరం ప్రోత్సహిస్తూ సరైన శిక్షణ అందించారని ప్రశంసించారు. తల్లిదండ్రుల సహకారం, శిక్షణ, నెతిక్ష కృషి కలసి ఈ గొప్ప విజయానికి దారితీసినట్లు తెలిపారు. డీఏవీ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన నెతిక్షను డీఏవీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.



జాతీయ స్థాయిలో సత్తా చాటిన వంగరి నితిక్ష

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**హెల్మెట్ ప్రాణ కవచం - నిరక్ష్యం వద్దు : సీఐ శశిధర్ రెడ్డి**

మందమర్రి, జనవరి 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రారంభించిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా, సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ భవాని కాలనీలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాణం విలువైనదేనని, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిరక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### హెల్మెట్ లేకపోతే గాయాల తీవ్రత భయంకరం..

లక్ష్మీ భవాని కాలనీకి చెందిన ప్రముఖ దంత వైద్యుడు డా. రాజశేఖర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు, దవడలకు తగిలే గాయాల తీవ్రతను వివరించారు. హెల్మెట్ ధరించని కారణంగా ముఖభాగం తీవ్రంగా దెబ్బతిని, ఆహారం కూడా తీసుకోలేని స్థితికి చేరిన రోగులను తాను రోజూ చూస్తుంటే బాధగా ఉంటుందని తెలిపారు. మీ ముఖాన్ని, మీ నవ్వును, మీ ప్రాణాన్ని కాపాడుకోవాలంటే హెల్మెట్ తప్పనిసరి అని హితవు పలికారు.



### బాధితుల కన్నీటి విన్నపం

ఈ సదస్సులో గతంలో రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు తమ వేదనను పంచుకున్నారు. ఒక చిన్న ప్రమాదం మా కుటుంబాన్ని నాశనం చేసింది. పిల్లల చదువులు, ఇంటి బాధ్యతలు భారమయ్యాయి. మా బాధ మరెవరికీ రాకూడదు అంటూ వారు కన్నీటి పర్యంతమయ్యారు. వారి మాటలు కాలనీవాసులను తీవ్రంగా ఆలోచింపజేశాయి. సదస్సు అనంతరం కాలనీవాసులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్, ఏఎస్ఐ మిలింద్ కుమార్, పోలీస్ సిబ్బంది, కాలనీ పెద్దలు దుర్గం ప్రభాకర్, కాసర్ల శ్రీనివాస్, మందమర్రి ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు, ఆటో డ్రైవర్లు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండ్గురె శ్యామ్‌రావు

# కోయవాగులో యథేచ్ఛగా అక్రమ మైనింగ్ తవ్వకాలు

**- బిఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండ్గురె శ్యామ్‌రావు**

కాగజ్‌నగర్, జనవరి 13, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా అక్రమ మైనింగ్ యథేచ్ఛగా కొనసాగుతున్నదని బిఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండ్గురె శ్యామ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోయవాగు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎలాంటి మైనింగ్ లీజ్ లేకుండా, గ్రామపంచాయతీ అనుమతి కూడా పొందకుండా హిందూ స్మశాన వాటిక పరిధిలో తన జేసీబీ సహాయంతో అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నాడన్నారు. సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో వేల మెట్రిక్ టన్నుల మట్టిని తవ్వి ప్రైవేటు వెంచర్లకు, వ్యక్తులకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నాడని తెలిపారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. రాజకీయ నాయకుల అండదండలు, ధనబలం, పలుకుబడి కారణంగా ఈ అక్రమ మైనింగ్ నిర్భయంగా కొనసాగుతుందని విమర్శించారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారని చెప్పారు. రాత్రి, పగలు తేడా లేకుండా జేసీబీలు, ట్రాక్టర్లు, లారీలతో మట్టి తరలింపులు జరుగుతున్నాయని, దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా స్థానిక ప్రజల జీవనోపాధి, పర్యావరణానికి కూడా ముప్పు ఏర్పడుతోందన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా తవ్విన మట్టికి నష్టపరిహారం వసూలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

**- మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి..**

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్**

వాంకిడి, జనవరి 13, ప్రభాతవార్త :

మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, మహిళలు అన్ని రంగాలలో ముందుండలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్ అన్నారు. మంగళవారం సంక్రాంతి క్రీడా ఉత్సవాలు భాగంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వాంకిడి మండలం నవేదరి గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ, నవేదారి గ్రామపంచాయతీ సర్పంచ్ అడ అరుణతో కలసి పాల్గొని మాట్లాడారు. మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని, బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఎక్కువగా దాడులు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి దాదాపు 240కు పైగా మహిళలపై దాడులు జరగాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికంగా నిలిచే సంక్రాంతి పండుగ మహిళలతో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అన్నారు నిరుద్యోగ భృతి చెల్లించాలని అన్నారు డివైఎఫ్ఐ ఉద్యోగం ఉపాధి నిరుద్యోగంపై పోరాటం చేస్తామన్నారు.



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్